VISALAANDHRA VIJAYAWADA Phone No 376

4 పేజీలు 6 పయిసలు రిజిస్టరు నెం 193

విశాలాంధ్ర

నంపుటి 8] విజయవాడ • ఏప్రిల్ 21 1959 • మంగళవారం [నంచిక 12

STATE CENTRAL LIBRARY

ఖందసారి చక్కెరపై ఎక్సైజుపన్ను తగ్గింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

ఖందసారి చక్కెరపై ఎక్సైజు పన్ను హెచ్చింది నంపుకు నచ్చిన విమర్శనదృష్ట్యా ఆ పన్నును తగ్గిస్తా మని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జి దేశాయి నేడు లోక్ సభలో తెలియజేశారు

వివిధ రాష్ట్రాల్లో డిటెన్యూలు

న్యూఢిల్లీ, ఎప్రిల్ 20

వివిధ రాష్ట్రాలలో 1958 ఆఖరుకు 72 మంది డిటెన్షన్‌లో ఉన్నారని లోక్‌సభలో దేశీయ వ్యవ హారాలశాఖ ఉపమంత్రి శ్రీ దాతార్ నేడు తెలియ జేశారు

దలైలామా మతకార్యకలాపాలకు మనదేశంలో సంపూర్ణస్వేచ్ఛ

రాజ్యసభలో సభ్యుల ప్రశ్నలకు జవాబుగా ప్రధాని నెహ్రూ వివరణ

అయితేమరోదేశానికివ్యతిరేకంగారాజకీయ కార్యకలాపాలుసాగించడంసరికాదనిప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

భారతదేశంలో మత సంబంధమైన కార్యకలాపాలను కొనసాగించు కోవడానికి దలైలామాకు స్వాతంత్ర్యం వుంటుందనీ, అయితే ఒక దేశానికి వ్యతిరేకంగా మరొక దేశం నుండి రాజకీయ కార్యకలాపాలను సాగించడం సబ బైన పద్ధతికాదనీ నేడు రాజ్యసభలో ప్రధాని నెహ్రూ తెలియజేశారు.

టిబెట్ సైన్యం, భారతదేశానికి దలైలామా రాజకీయ ఫిర్యాదులు అడిగిన అనేక ప్రశ్నలకు జవాబుచెబుతూ శ్రీ నెహ్రూ ఈ విషయాన్ని తెలియ జేశారు.

టిబెట్‌లో తిరుగుబాటుకు ఖాలింపాంగ్ ప్రధాన కేంద్రంగా వున్న దన్న సమాచారాన్ని చైనా ప్రభుత్వానికి ఖాలింపాంగ్‌లోని చైనా కి. వి. డి. కాళ్ళకారు అందచేశారట్లు కాను పూ పిం చు తున్నా నని శ్రీ నెహ్రూ ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

అంతకుముందు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త అడిగిన ప్రశ్నకు విదేశాంగ వ్యవహారాల డిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ సమాధానం చెబుతూ, చైనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఖాలింపాంగ్‌లో ప్రచారసాధనాలు ఉపయోగిస్తున్నట్లు తమకు ఎటువంటి సమాచారమూ అందలేదని చెప్పారు.

ఆ తర్వాత

వికారి నామ సంవత్సర
చాంద్రమాన చైత్రమాసం
పుష్య త్రయోదశి మ. 3-16
ఉత్తర ఉ. 9-34

విశాలాంధ్ర

మంగళవారం 21-4-1959

నెరవేరని మరొక లక్ష్యం

ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు స్వతంత్రభారతావని తలపెట్టిన లక్ష్యాలు అనేకం నెరవేరడంలేదు. అందులో ఒకటి నౌకా పరిశ్రమ.

నౌకా నిర్మాణ పరిశ్రమలో పెనకబడి వుండటం చేత మన దేశపు ఎగుమతులు, దిగుమతులు విదేశ ఓడల్లో నే అత్యధిక భాగం చేర్చబడుతున్నాయి కోటాను కోట్ల డబ్బు ఆవిధంగా కిరాయిక్రింద మనం విదేశాలకు చెల్లించుతుంటున్నాం.

1947లో నౌకావిధానకమిటీ దేశ అవసరాలను గమనించి నౌకా పరిశ్రమ అభివృద్ధికి కొన్ని సూచనలు చేసింది. ఇరవై లక్షల టన్నుల బరువు మోసే ఓడల్ని మనం నిర్మించుకోవాలన్నది అయిదారేళ్ళలో మన కోస్తావ్యాపారం అంతా మన ఓడల్లోనే జరగాలని సూచించింది. దగ్గర దేశాలతో జరిగే ఎగుమతి దిగుమతుల్లో 75 శాతం మన ఓడలే చేర్చ కలగాలన్నది. దూర దేశాల వ్యాపారంలో ప్రథమభాగం సరుకుల రవాణా మన ఓడల ద్వారా జరిగేటట్టు చూడడం మన ప్రధాన లక్ష్యం అయివుండాలన్నది.

ఈ లక్ష్యాలు అయిదా ఏళ్ళలో కాదుగదా అంతకు రెండు మూడు రెట్లు కాలం గడిచినా యిప్పటికీ సాధించలేదు. దగ్గర భవిష్యత్తులో నెరవేర్చేట్లూ లేదు.

ఇంతవరకూ మొదటి ప్రణాళిక అంతానికి 7 లక్షల టన్నుల శక్తిని మాత్రమే సాధించగలిగాం. అయితే 1958 అంతానికి 12 లక్షల 80 వేల టన్నుల శక్తిని మాత్రమే దేశం సాధించగలదు. రెండవ ప్రణాళిక అంతానికి 20 లక్షల 90 వేల టన్నుల శక్తిని అభివృద్ధి చేసుకోవాలని మొదట అంచనా వేశాం. కాని యీ మధ్య ఈ లక్ష్యాలను కుదించినట్లే వ్యవస్థాపక కేంద్ర ప్రణాళికా సంఘం ఈ ఒక లక్షా 80 వేల టన్నుల శక్తిని కూడా తగ్గించివేసింది. ఈ విధంగా సాగితే మిగిలిన రెండు పంచవర్ష ప్రణాళికల్లోనూ మరొక లక్ష టన్నుల శక్తిని అభివృద్ధి చేసుకోవడం మనం నిర్మించుకోవాలన్నది ప్రణాళిక ఆశించిన లక్ష్యాలకు ఎంతో దూరంలో వుండిపోతుంది. ఈ ఓడలపై మన సామాన్యంగా పాలీనా మన దేశంచెల్లిస్తున్న రు. 80 కోట్ల ఓడకిరాయిలో రు. 70 కోట్లు విదేశీ ఓడ కంపెనీలకే ముడుతున్నదంటే ఎంత డబ్బు మనదేశంనుండి తరలిపోతున్నదో, ఎంత విదేశీ మారకం కిరాయిక్రింద పోతున్నదో విదితమే.

మనదేశంలో నౌకానిర్మాణ శక్తిని పెంపొందించుకోవలసి యున్నది. నౌకా వ్యాపారం అంతా ప్రస్తుతం ప్రయివేటు కంపెనీల ద్వారానే జరుగుతోంది. రెండవ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాల్లోనూ ప్రభుత్వం ప్రయివేటు కంపెనీలకు రు. 14 కోట్లు అప్పు యిచ్చింది. అయినప్పటికీ మన నౌకా పరిశ్రమ పెనకబడుతోంది నౌకా వ్యాపారం ముందుకు సాగడంలేదు. ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక్ష పాత్ర తీసుకోనిదే పురోగమనం సాధ్యంకాదు.

ఈ పరిస్థితినంతటినీ లోక్ సభ అంచనాల కమిటీ పరిశీలించింది. నౌకా పరిశ్రమను, వ్యాపారాన్నీ కేవలం ప్రయివేటు రంగానికి పదిలితే ప్రయోజనంలేదనీ, ప్రభుత్వ రంగంలో వాటిని చేపట్టాలనీ ఆ కమిటీ ఉచితమైన సూచన చేసింది. మూడవ ప్రణాళికను రూపొందించుకోవడంలోనూ, తక్షణ కార్యక్రమాన్ని తీసుకోవడంలోనూ కేంద్ర ప్రభుత్వం యీ సూచనను మన్నించాలి

విశాల ఐక్య సంఘటన నిర్మించాలి

ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ నివేదిక

లక్నో, ఏప్రిల్ 19

ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. నివేదికపై చర్చలు జరిగాయి.

కత మూడేండ్లలో పాలక పార్టీ అయిన కాంగ్రెసు తన పలుకుబడినీ, బలాన్నీ కోల్పోయిందనేది ప్రధాన విషయంగా నివేదిక పేర్కొన్నది.

కాన్పూర్‌లో కార్మికులు చేసిన తీర్మానాలకు, అన్ని అభివృద్ధిశక్తులూ తమ హక్కుల్ని తెలిపాయనీ, అభివృద్ధి నిరోధకశక్తుల్ని అంతర్యుద్ధం దెబ్బతీసిందనీ చేస్తున్నారనీ, అందువల్లనే కార్మిక కర్షకవర్గం, కాన్పూర్ నిర్ణయాల అమలుపరిచేందుకు విశాలమైన, శక్తివంతమైన ఐక్యసంఘటన నిర్మించాలని ఆనివేదికలో ఉంది. అభివృద్ధి నిరోధకశక్తులకు వ్యతిరేకంగా, అభివృద్ధి శక్తులకు కమ్యూనిస్టుపార్టీ అగ్రగామిగా ఉండాలని కూడా అందులో ఉంది

రక్షణశాఖలోని ఉద్యోగులు

కృష్ణమీనన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

రక్షణశాఖలో పనిచేస్తున్న సివిలియన్ ఉద్యోగులు ముందుగుండు తయారు చేసే ఫ్యాక్టరీలపనికి సైన్యాలకు సరఫరాలు సరఫరా చెసేపనికి అంతరాయం కలిగించే పనులుచేస్తే ప్రభుత్వం సహించదని రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ నేడు అన్నారు.

అఖిలభారత సివిలియన్ గుమస్తాల సంఘ మహాసభను శ్రీ మీనన్ ప్రారంభిస్తూనేడు సైన్యాలకు సరఫరాలవాటా, ఆయుధకర్మాగారాలు దేశభద్రతకు అత్యవసరమని అన్నారు. "వీటికి భంగం కలిగించేచర్యలను ప్రభుత్వం సహించదు. ఇందులో రాజకీయాలుండకూడదు." అన్నారు.

యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ వార్షికోత్సవం

బెల్గ్రేడ్, ఏప్రిల్ 19

యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ 40 వ వార్షికోత్సవం నేడు బెల్గ్రేడ్‌లో జరిగింది.

పరిపాలనా యంత్రంలో కమ్యూనిస్టుపార్టీ నాయకపాత్ర వహించాలి అన్న సిద్ధాంతాన్ని యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ ఆమోదించదని ఉపాధ్యక్షుడు అలక్జాండర్ రాంకోవిక్ చెప్పాడు.

నౌకా పరిశ్రమకు అధిక ప్రాధాన్యం

తృతీయ ప్రణాళికా కాలంలో యివ్వాలని లోక్‌సభ అంచనాలకమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో నౌకా పరిశ్రమకు మొదటి ప్రాధాన్యమివ్వాలని లోక్‌సభ అంచనాల కమిటీవారు సూచనచేశారు

నౌకా పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వ విధానాన్ని సకాలంలో అమలుజరిపేందుకు వీలుగా హెచ్చు పెంపొందించుకోటాయించాలనికూడా కమిటీ కోరింది.

లోక్‌సభ అంచనాల కమిటీ 38 వ నివేదిక నేడు లోక్‌సభకు సమర్పించబడింది.

మొదటి రెండు ప్రణాళికలకాలంలో సాధించబడిన అభివృద్ధిరేటు సమసరించి 20 లక్షల బరువుగల సరుకులను రవాణాచేయగల నౌకలను నిర్మించుకోవాలంటే 20ఏండ్లకంటే హెచ్చు కాలంపట్టేటట్లు వున్నదని ఆనివేదికలో తెలిపారు దేశ ఆర్థికాభివృద్ధి, తత్ఫలితంగా దేశవాణిజ్య వ్యాపారాల పెంపొందుతున్న దృష్ట్యా దేశ నౌకావ్యాపారాభివృద్ధి అవసరాలను సమీక్షచేసుకొని అందుకనుసరణాలైన కార్యక్రమాన్ని నిర్ణయించుకోవాలి.

ప్రస్తుతం ముగుస్తూ ఈస్టర్న్ షిప్పింగ్ కార్పొరేషన్, వెస్టర్న్ షిప్పింగ్ కార్పొరేషన్ - అని రెండు కార్పొరేషన్లు వున్నాయి. ఈ రెండింటిని కలిపివేయడం అవసరమని కూడా అంచనాలకమిటీ భావించింది.

ప్రయివేటు నౌకా కంపెనీలకు చెందిన నౌకలు తిరిగే రూట్‌లో పోటీగా పబ్లిక్ రంగానికి చెందిన నౌకలు తిరుగరాదనే విధానాన్ని ప్రస్తుతం ప్రభుత్వం అనుసరించుతోంది. ప్రయివేటు కంపెనీలకు చెందిన నౌకలు చేయని వ్యాపారంలో లేక చేయడానికి యిష్టంలేని వ్యాపారంలో మాత్రమే కార్పొరేషన్‌కు చెందిన నౌకలు వ్యాపారం చేయాలని కూడా ఒక నిబంధన వుంది అందువలన ఈ విధానాన్ని పూర్తిచలసిన అవసరం కలదని కమిటీ భావించుతున్నది.

ప్రయివేటు రంగంలో నౌకా పరిశ్రమ త్వరితగతిని అభివృద్ధి చెందుతున్న పబ్లిక్ రంగంలో దాని అభివృద్ధి చాల నెమ్మదిగా జరుగుతున్నది

ఈస్టర్న్ షిప్పింగ్ కార్పొరేషన్‌కు సింధియాలను మేనేజింగ్ ఏజెంట్లుగా నియమించిన మరుక్షణ ప్రభుత్వ ప్రయోజనాలకు అనుగుణ్యంగా లేదని కూడా అంచనాల కమిటీ శేర్వహించింది.

ఆహారధాన్యాల రవాణాకు మరిన్ని నౌకలను సేకరించడం అవసరమని ప్రభుత్వానికి కమిటీ సిఫార్సు చేసింది ఈవిషయంగా కాదుగరిత్యా చెల్లించుతున్న విదేశీకాంక ద్రవ్యమారకాన్ని పొదుపు చేసుకోవచ్చునని సూచించింది

బోధనాభాషగా ఇంగ్లీషుకూడదు

డాక్టర్ వి.కె.ఆర్.వి. రావు పునరుద్ఘాటన

జలంధర్, ఏప్రిల్ 18

విదేశభాషద్వారా విద్యాబోధనలను విద్యార్థులు పొందాలను భరించుకోలేకపోతున్నారనీ, విద్యార్థులలో నేడున్న శిక్షణారాహిత్యానికి యిదికూడా కొంతకారణమనీ ఢిల్లీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి.కె.ఆర్.వి రావు అభిప్రాయం వెలిబుచ్చారు.

డి.ఎ.వి. కాలేజీలో స్నాతకోపన్యాస మిస్తూ డాక్టర్ రావు ఇంగ్లీషు బోధనాభాషగా భారతదేశంలో వుండరాదన్నారు.

హిందీలోకి అవసరమైన పదాలను ఇతరభాషలనుండి స్వీకరించాలనీ, అప్పుడే అది శక్తివంతమైన భాషగా అభివృద్ధిచెందగలదనీ కూడా ఆయన సలహాయిచ్చారు.

ఉత్తర రోడీషియాకు స్వపరిపాలన

బ్రిటిష్ ప్రభుత్వానికి రోడీషియా నాయకుని హెచ్చరిక

లకూలా (రోడీషియా), ఏప్రిల్ 20

బ్రిటిష్ ప్రభుత్వం రోడీషియా కు స్వపరిపాలనను యిక్కడపోయినా, లేదా కనీసం స్వపరిపాలనకు తేదీని నిర్ణయించకపోయినా ఆఫ్రికన్లు తమకు కావాల్సిన ఒక ప్రభుత్వాన్ని వెలిబుల్చుకోవడం ఖాయమని రోడీషియా నాయకుడు బి. ఆర్. పండా హెచ్చరించారు

ఇటీవలనే ఏర్పడ్డ ఆఫ్రికన్ నేషనల్ ఫ్రీడం మూవ్‌మెంట్‌కు పండా ప్రధాన కార్యదర్శి ఈయన నిన్న రాత్రి యిక్కడ జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ పండా పైవిధంగా చెప్పారు అహింసాపద్ధతులద్వారా ఉత్తరరోడీషియాకు స్వపరిపాలనను సాధించడమే జాతీయ ప్రాతం త్రోద్యమ సమితిలక్ష్యమన్నారు.

టిబెట్‌లో దారుణ కృత్యాలు

(1వ పేజీ తెరువాయి)

వాడ బానిసత్వం క్రిందకు నెట్టడానికే వాయు ప్రయత్నించారు

టిబెట్‌లో వచ్చిన తిరుగుబాటును సత్వరమే అణచివేసేందుకు, టిబెట్ అభివృద్ధి నిరోధకవర్గాల, ద్రోహుల, సామ్రాజ్యవాద శక్తుల కుట్రలన్నిటిని వమ్ముచేసేందుకు లాసా ప్రజలంతా ప్రజావిముక్తి సేనలకు సహకరించాలని దలైలామా పిలుపు యిచ్చారు.

లాసాలో సైనిక కంట్రోల్ కమిటీ ఏర్పడినతర్వాత అక్కడ శాంతి పరిస్థితుల్ని కల్పించడంలో ఘనవిజయాలు సాధించామని పీవోటుంగ్ అన్నారు

తర్వాత లాసా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి హుయిూ-జాన్ మాట్లాడుతూ, లాసా తిరుగుబాటును అణచివేయడంలో ప్రజా విముక్తి సేనలు కనబరచిన శక్తి పాతర్యాలకు జోహారులర్పించారు తిరుగుబాటు దార్లనిర్బంధాలవల్ల బాధపడ్డ లాసా నగర ప్రజలకు ఆయన సానుభూతి ప్రకటించారు.

ఈ సందర్భంలో హుయి-జాన్, జాతుల సమానత్వం, ఐక్యత, మత స్వాతంత్ర్యానికి పంచశీలసూత్రాలకు కమ్యూనిస్టుపార్టీ విధానాన్ని గూర్చి సవిూకులకు విశదీకరించారు చైనా రాజ్యాంగంలో మత స్వాతంత్ర్యానికి గ్యారంటీ యివ్వబడింది. టిబెట్‌లోని ప్రజావిముక్తి సేనలు చైనా ప్రభుత్వాధికారులు ఈ సూత్రాన్ని తు.చ తప్పకుండా పాటిస్తూనే వచ్చారన్నారు ఇకముందుకూడా వీరు లామాల మత స్వాతంత్ర్యాన్ని, సాంస్కృతిక ఆచారాలను కాపాడుతారనికూడా చెప్పారు.

మహాసభకు హాజరైన వారిలో అనేకమంది తిరుగుబాటు సమయంలో తమ అనుభవాల్ని గూర్చి చెప్పారు తిరుగుబాటు దోపిడీ గాండ్రు నాయకుడైన లుఖాంగ్యా-సేవాంగ్ రొబ్టీన్‌వర్డ్ కరంలో మానిసగా వున్న ఒక స్త్రీ, తన కుటుంబంపై అతను ఎంత తీవ్ర నిర్బంధవిధానాన్ని, క్రూరత్వాన్ని అమలుజరిపేదాడో వివరించింది. ఫలితంగా తన కుటుంబ సభ్యులు చనిపోవడమో, దేశం విడిచి పారిపోవడమో, లేక తిరిపెమెత్తుకు తిరగాల్సిన గతి పట్టిందని ఈమె చెల్లడించింది.

అలాగే మరో యువటిబెట్ స్త్రీ జూన్‌ఫెన్ లాటూంగ్ అనే ఆమెకూడా తనగోడును వెళ్ళబుచ్చుకుంది. తిరుగుబాటులో చేరవలసిందిగా తనతండ్రిని తిరుగుబాటు నాయకుడైన హుండెకెప్ జానక్ యిలా నిర్బంధించాడో ఈమె తెలిపింది. చివరకు తండ్రి యేమైపోయాడో, తిరుగుబాటులో అతన్ని ఏమి చేసిందీ లసకు తెలియదని చెప్పింది. తను, తనతల్లి, నల్గురు సోదరులు, చెల్లిల్లు తోడూనీడా లేక పట్టుల్లా జీవించవలసివచ్చిందని చెప్పింది. లాసాలో తిరుగుబాటును అణచివేసినతర్వాత, సైనిక కంట్రోల్ కమిటీవారు తనకు ఉద్యోగం చూపించారని తామె వివరించింది.

నానాంగ్ లాంగ్‌కాక్ అనే అతను మాట్లాడుతూ, మార్చి 19, 20, 21 తేదీలలో తిరుగుబాటు దార్లు జోఖాన్ బౌద్ధారామాన్ని స్వాధీనం చేసుకుని, టిబెటు సివిలియన్ బట్టలు చేసుకోవలసిందిగాను, తిరుగుబాటులో చేరవలసిందిగాను అక్కడి లామాలను నిర్బంధించారు. బౌద్ధాలయంలో ప్రార్థనలు జరుపుకుంటున్న లామాలను బలవంతాన బయటకు లెట్టి ఆ ఆలయంలోని సువర్ణ బౌద్ధవిగ్రహాలను ఎత్తుకపోయారని ఈయన చెప్పారు. తరువు వ్యతిరేకించిన 'కూన్ రాబ్‌జోంగ్బా' అనే లామాను తిరుగుబాటుదార్లు హత్యచేసి, జెన్ సాంగ్ వోంగ్డీని బాగా గాయపరిచారని ఆయన తెలిపారు.

పశ్చాత్తాపం మహాపభకు హాజరైన ప్రజలంతా "లాసా ప్రాంతంలో తిరుగుబాటును అణచివేయడంలో సాధించిన విజయం వర్ధిల్లాలి" "హైనా కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలి", 'అఖిల జాతుల మహానాయకుడు మావో వర్ధిల్లుగాక' అంటూ నినాదాలిచ్చారు.

(నవచైనా వార్తాసంస్థ)

మృత్యుంజయ వ్యాస సంపుటి

సోవియట్ రాజకీయ ప్రచురణాలయం ప్రకటన

మాస్కో, ఏప్రిల్ 20

"పట్టుబడిదారీ విధానంతో శాంతియుతపోటీ విజయం మనదే పుతుంది" అన్న ఫిర్కితో సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ రాసిన గ్రంథాన్ని సోవియట్ రాజకీయ సాహిత్య ప్రచురణాలయంవారు ప్రకటించారు.

పాతకులు పదేపదే అర్థించడంవల్ల ప్రచురణకర్తలే సంపుటిని తయారు చేశారు. సోవియట్ విదేశాలతోవిధానం అంతర్జాతీయ పరిస్థితిపై క్రుశ్చేవ్ ప్రసంగాలు హంగిరీ, బల్గేరియా, ఆల్బేనియా ప్రజాతంత్ర రిపబ్లిక్‌లలో కృశ్చేవ్ పర్యటన, విదేశీ పత్రికలవారితో జరిపిన ఇంటర్వ్యూలు, అమెరికా, పోలిష్, ఇటాలియన్, చెకోస్లొవేకియన్, గ్రీక్, మెక్సికన్, తదితర దినపత్రికలు, వారపత్రికలకు చెందిన విలేకరులు పంపిన ప్రశ్నలకు, విదేశ రాజనీతిజ్ఞులు పంపిన లేఖలకు కృశ్చేవ్ సమాధానాలు, 1958 సంవత్సరానికి సంబంధించిన యితరవిషయాలు యీ వ్యాస సంపుటిలో వున్నాయి.

ఒరిస్సా ప్రభుత్వం ప్రకటించిన బూటకపు భూసంస్కరణలు

రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలవారి అసంతృప్తి

భువనేశ్వర్, ఏప్రిల్ 20

ఇటీవలనే ఒరిస్సారాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర భూసంస్కరణల బిల్లుపై రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ తమ వ్యతిరేకతను వెలిబుచ్చుతున్నాయి. బిల్లులో కమతాల పరిమితిని ఎక్కువగా నిర్ణయించినందుకు, తద్వారా భూమిలేనివారికి పంచడానికి మిగులు భూమి లభించడం కష్టమని వీరంతా విమర్శిస్తున్నారు.

ఈ బిల్లుపై వచ్చే జూన్ మాసంలో శాసనసభ ప్రత్యేక సమావేశ మొకటి జరుగవచ్చునని తెలుస్తోంది.

ఈ బిల్లులో కమతం పరిమితిని 88 స్టాండర్డ్ ఎకరాలుగా నిర్దేశించారు. స్టాండర్డ్ ఎకరా అంటే "ఆయగాలం నీటిసౌకర్యం లభించే ఒక ఎకరాభూమి గాని, లేదా ఆయాసీజన్లలో సాగయ్యే భూమి 1½ ఎకరాగాను లేదా వ్యవధారంలో సాగయ్యే భూమి రెండు ఎకరాలుగాని లేదా మూడు ఎకరాల మెట్ట భూమిగాను నిర్వచించడం జరిగింది. ఏ ప్రాంతంలో సైనాసారే వీలింగు పరిమితిని మార్చవేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికే వుంటుంది.

బిల్లులోని ప్రధానాంశాలు యివి: కాఫీ, సరుకుతోటలు, పండ్లతోటలు, కలు పెంపకం క్రిందనున్న భూములు, సమర్థవంతంగా నడుపబడుతున్న శ్రీ క్షేత్రాలను పరిమితినుండి మినహాయించే హక్కు ప్రభుత్వానికి వుంది. అలాగే దేవాదాయ, ధర్మాదాయ భూములు, విద్యా సంస్థల క్రిందనున్న భూములన్నీ మినహాయించే హక్కు కూడా ప్రభుత్వానికే వుంటుంది.

పరిమితికి మించి వున్న భూములన్నీ ఆ భూములన్న భూఖామందులకే కదులుతారు. అతనికి, కొనుగోలు దారుకు మధ్య తడిసిన రేటుకి భూఖామందు ఆ భూమి అమ్ముకోవచ్చు. అటువంటి భూములన్నీ అమ్మేటప్పుడు భూముల నాణ్యతకే ప్రాధాన్యత నిస్తారు. ఈ విషయంలో భూమిలేని వ్యక్తిగాని లేదా ఒక స్టాండర్డ్ ఎకరా కన్నా తక్కువున్నవాడుగాని ఆలాగే, పరిమితికంటే తక్కువవున్న సహకార క్షేత్ర సొసైటీలకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తాయి

పరిమితి మేరకు వ్యక్తిగత పాసు క్రింద భూమిని సంపాదించుకునే హక్కును ఈ బిల్లులో కల్పించారు.

పోతే యిక ఎంత గట్టుపరిహారం చెల్లించాలనే సమస్య భూస్వామికి, కౌలుదారుకు మధ్య తడిసే ఒప్పందం వల్లగాని, లేదా ఏ ఒప్పందం కుదరక పోయినప్పుడుగాని ఒక స్టాండర్డ్ ఎకరాకు 120 స్టాండర్డ్ మణుగుల ధాన్యాన్ని మాని లేదా భూమి మార్కెట్ విలువలో నాల్గింట మూడువంతులుగాని, ఏటిలో ఏ రేటు తక్కువైతే దానిని నష్టపరిహారంగా చెల్లించాల్సివుంటుంది.

కౌలుకు తీసుకున్న భూమిని తిరిగి వ్యవసాయ సహకార సంఘానికి లేక్ కౌలుకీయరాదు. పని చేయలేని వారుగాని, మైనర్లుగా వున్నవారుగాని, సాయుధ దళాల్లో పనిచేస్తున్నవారుగాని, లేదా మత సంబంధమైన, ధర్మాదాయ, విద్యా సంస్థల్లో పనిచేస్తున్న వాయగాని తమ భూమిల్ని కౌలుకిచ్చుకోవచ్చు.

భూసంస్కరణల చట్టాన్ని అమలు జరపడానికి నిర్దేశించిన పరిపాలనా యంత్రాంగాన్ని భూసంస్కరణల కమిషన్ నియమించింది. ఈ కమిషన్‌లో ముగ్గురు అధికార సభ్యులుంటారు. వీరిగాక మరో నలుగురు అనధికార సభ్యుల్ని ప్రభుత్వం నామినేట్ చేస్తుంది జిల్లా కలెక్టర్, ఇద్దరు అనధికార సభ్యులతో జిల్లాస్థాయిలో ఒక కార్యవర్గసంఘాన్ని ఏర్పాటు చేస్తారు ఇది భూసంస్కరణల కార్యక్రమాన్ని అమలుజరుపుతుంది

కమ్యూనిస్టుపార్టీ విమర్శ

ఇప్పటున్న బిల్లు భూమిలేనివాకికి భూమియిచ్చేదిగా లేదని, పైగా కమతం పరిమితిని చేరి స్టాండర్డ్ ఎకరాలుగా పుంచడంవల్ల పంపకానికి మిగిలేదేమీ వుండదని ఒరిస్సా కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం ఒకతీర్మానంలో విమర్శించింది.

ఇప్పటున్న విధంగా గాక, అత్యుదయకర భూసంస్కరణలబిల్లు కోసం రాష్ట్రంలోని రాజకీయపార్టీలు అన్నీ పార్టి విభేదాలతో నిమిత్తం లేకుండా ఆందోళన చేయాలని విజ్ఞప్తి చేసింది

పి.యస్.పి., గణతంత్ర పరిషత్‌ల దృక్పథం

రాష్ట్రంలో ప్రత్యామ్నాయ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలనే మే నెలలో ప్రజా సోషలిస్టు పార్టీ, గణతంత్ర పరిషత్‌లు కలసి సంయుక్తంగా చేసిన ప్రయత్నాల అనంతరం, ఈ రెండు పార్టీలు కమతం పరిమితి 15 స్టాండర్డ్ ఎకరాలుగా వుండాలని చెప్తున్నాయి. మార్చి ఆఖరు వారంలో సమావేశమైన ప్ర. సో. పార్టీ కార్యవర్గం, అభ్యుదయకరమైన భూసంస్కరణలను ప్రవేశపెట్టేందుకు ఇరు పార్టీలతో కలసి పని చేయాలని నిర్ణయిస్తూ ఒక తీర్మానం చేసింది

అలాగే రాష్ట్రంలోని కొంతమంది ప్రముఖ కాంగ్రెసు శాసనసభ్యులు కూడా బిల్లులోని కొన్ని నిబంధనలపై తమ అసంతృప్తిని వెలిబించినట్లు తెలుస్తోంది వీరి బిల్లులో తను మార్పుల్ని సూచించి, వీటిని బిల్లులో ప్రవేశపెట్టేందుకు వచ్చే పార్టీసమావేశంలో సూచనలు చేయనున్నారనికూడా తెలుస్తోంది. (ప్ర. పి. ఎ)

తృతీయ ప్రణాళికలో ఇనుము, ఉక్కు ఉత్పత్తి లక్ష్యాలు

కేంద్ర ప్రభుత్వాధికారి వివరణ

రాయపూర్, ఏప్రిల్ 18

భిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్ ఫ్యాక్టరీలు ఏడాదికి పదిలక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి చేయగలవని ప్రస్తుత అంచనా. ఈ ఉత్పత్తిని రెండింతలు చేయడం తృతీయ ప్రణాళికలో ప్రధాన కార్యక్రమమని కేంద్ర ప్రభుత్వ ఇనుము, ఉక్కు శాఖ కార్యదర్శి శ్రీ భూతలింగం నేడిక్కడ అన్నారు. బొకారోలో నెల్లవ ఉక్కు నిర్మాణ కేంద్రం నిర్మాణంగూడా తృతీయ ప్రణాళిక కాలంలోనే జరుగుతుందని అన్నారు.

బొకారోలో నిర్మించే ఉక్కు కేంద్రం భూతద్దాల భారతదేశమే నిర్మించుకోవలసివచ్చినప్పటికీ ఎక్కువభాగం ఆ విధంగే ఉంటుందనీ, పథకం తయారుచేసేది, నిర్వహించేది భారతీయులేనని శ్రీభూతలింగం అన్నారు.

ముడి యినుము దేశంలో ఎక్కడెక్కడ దొరుకుతుందో పరిశీలన జరుగుతుందనీ, అయితే ఉక్కు ఉత్పత్తి కేంద్రాలను స్థాపించే విషయమై ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు.

భిలాయ్, రూర్కెలాల్లో నిర్మాణం అవుతున్నప్రకారం సంతృప్తికరంగానే సాగుతోందనీ, ఈసంవత్సరం ఆఖరుకు ఉక్కు ఆర్మ్‌కానికి సంసిద్ధమవుతుందనీ శ్రీ భూతలింగం అన్నారు. జూలైలో బొకారో రెండుపొట్లు తొలి, రెండవ పులు మొదలైన ఉపపరిశ్రమలు ప్రారంభమవుతాయనీ, తాము ఉత్పత్తి రెండుపొట్లు అప్పుడే ప్రారంభమైందనీ అన్నారు.

సంవత్సరానికి 6 లక్షల టన్నుల ఎరువులు ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ నిర్మాణం రూర్కెలాలో ఇప్పటికిప్పుడే ప్రారంభమైందనీ, వచ్చే మూడుఏళ్ళలోను ఇది పూర్తికావలదనీ అన్నారు.

మూడు ఉక్కుకేంద్రాల్లోనూ కలిపినా కేంద్రాలు పని చేస్తున్నాయని, ప్రతిసంవత్సరం ఒక్కొక్కదాంట్లోనుండి 800 మంది ఇంజనీర్లు పట్టభద్రులవుతున్నారనీ అన్నారు. భారతదేశంలో ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణానికి విదేశాల సహాయం అవసరమే ఉండవన్నారు.

విజయవాడలో ప్రభుత్వ ఆస్పత్రి

పూర్తిగా విరమించినట్లేనని శ్రీ కాశేశ్వరరావుగారి వెల్లడి

విజయవాడ, ఏప్రిల్ 18

విజయవాడలో ప్రభుత్వఆస్పత్రిని నిర్మించే బాధ్యతను ఆంధ్రప్రభుత్వం ఇక శాశ్వతంగా విరమించినట్లేనని ఆంధ్రప్రదేశ్ స్పీకరు, విజయవాడ నియోజకవర్గ శాసనసభ్యులు అయిన శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావుగారు మొన్న యిక్కడ తెలియజేశారు. ఇందుకు కారణం విజయవాడపౌరులు వసూలుచేసి ఇవ్వవలసిన రు. 8 లక్షల రూపాయలను వారు వసూలుచేసిఇవ్వక పోవడమేనని ఆయన తెలియజేశారు. 20 మైళ్ళలో వున్న గుంటూరులో పెద్ద ఆసుపత్రి వున్నందున కూడా విజయవాడ ఆస్పత్రిని ప్రభుత్వం నిర్మించ బోవడంలేదని అన్నారు ఎన్. జి. వో ల సంఘ భవనానికి కంటోన్మెంట్ సంబంధంలో జరిగిన సభలో శ్రీ కాశేశ్వరరావుగారు వైవిధ్యాన్ని తెల్లడించారు.

భూమిపై రైతు హక్కుపోదు

సహకార వ్యవసాయంపై శ్రీ నెహ్రూ

యూటమూర్, ఏప్రిల్ 18

దేశంలో అమలు పరచబడుతున్న సహకార వ్యవసాయ పద్ధతి వలన, రైతులు భూమిపై తమ యాజమాన్యమును కోల్పోవలసిన, ఆ పద్ధతి రైతుల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి మాత్రమే ఉద్దేశంపబడిందని భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ బహిరంగసభలో చెప్పారు

ఆహార ఆధిక్యోత్పత్తికి సహకార విధానం అవసరమని నెహ్రూ చెప్పారు.

ఈ పద్ధతిలవలన, రైతుకు వ్యక్తిగత ఆందోళన తగ్గుతుందనీ, దళారీ దోపిడీ నుండి అతడు విముక్తుడవుతాడనీ చెప్పారు వ్యవసాయ పద్ధతులలో సహకార పద్ధతి ముందడుగన్నారు.

పరీక్షా సమయంలో అవాంఛితఘటనలు

నివారణకు విద్యార్థి నాయకుని సూచనలు

విజయవాడ, ఏప్రిల్ 19

కృష్ణాజిల్లా విద్యార్థి కాంగ్రెసేవన్ కార్యదర్శి శ్రీ కె. నాగేశ్వరరావుగారు పరీక్షా సమయాలలో జరుగుతున్న అవాంఛనీయ ఘటనలను అందరు సమిష్టిగా యెదుర్కొని నివారించాలని కోరుతూ క్రింది ప్రకటన చేశారు

నేడు ముఖ్యంగా స్కూల్‌ఫైనల్ పరీక్షలలో కాపీలు కొట్టడం, కొందరు కాపీచేసిన వారి పేర్లతో పేపరు ప్రభుత్వంవారు ఆపివేయటం జరుగుతున్నది కాపీలు పట్టుబడ్డ విద్యార్థులను వారిపట్టుకొంటే వారిని కొట్టడం, చెదిరించటం, పరీక్షలు వ్రాయటానికి వచ్చిన విద్యార్థినులను విద్యార్థులు, కొడిలు అల్లరిచేయటం, ఈ ఆందోళనతో విద్యార్థినులు సరిగా పరీక్షలు వ్రాయలేకపోవటం, పెండింగైన ఆరాచకచర్యలు అనేకం నేడు స్కూల్‌ఫైనల్ పరీక్షాసమయాలలో జరుగుచున్నవి. వీటిని అరికట్టడానికి అధికారులు సరియైన పరిష్కారమార్గాలు అనుసరించక, విద్యార్థులందరినీ తిట్టడం, పేపర్లు ఆపివేస్తామని పెట్టడం జరుగుతున్నది

వీ హైస్కూల్స్‌లకు ఆ హైస్కూల్లోనే సెంటరును వీర్పాటుచేసి విద్యార్థులను వాచ్చేలాగు ఒకచోటనుండి మరోచోటికి మార్చటం ఇందుకు ముఖ్యకారణం స్థానికి విద్యార్థులకు ఇతరచోట్లకు వచ్చే విద్యార్థినులకు అల్లరి చేయటం, ఇతరచోట్లనుండి వచ్చే కార్యకర్తలు రెచ్చగొట్టి కాపీలు చేయటం వల్ల అరాచకత్వం ప్రబలుతున్నది దీనికి తోడు ఉపాధ్యాయులు లంచం, ప్రయివేటులు మొదలైన స్వార్థాలకు లొంగటంతో ఆరాచకచర్యలకు అనేకం ప్రోత్సాహమొస్తున్నది. చిదురుతుండా స్కూలన్యాలనే విద్యార్థులుగూడా కొందరు ఈ చర్యలకు దిగటం, దీనికికూడా కొందరు స్కూలు యజమాన్యాలు తిక్కవడం జరుగుతున్నది.

ఈ చర్యలు ఆగిపోవాలంటే ప్రతి హైస్కూలులోను స్కూల్‌ఫైనల్ పరీక్షా సెంటరు ఉండాలి. ఈసుండా కేం

శ్రీకాకుళం జిల్లా గ్రామోద్యోగుల మహాసభ

శ్రీకాకుళం, ఏప్రిల్ 15

శ్రీకాకుళంజిల్లా గ్రామోద్యోగుల సంఘం 9వ వార్షిక మహాసభ శ్రీకాకుళంలో ఏప్రిల్ 5న శ్రీ కొత్తపల్లి పున్నయ్య ఎం.ఎల్.ఏ. గారి అధ్యక్షతను జరిగింది. సభను శ్రీ శిమ్మ జగన్నాథం ఎం. ఎల్. ఏ గారు ప్రారంభించారు.

జిల్లా గ్రామోద్యోగులసంఘం అధ్యక్షులైన శ్రీయస్. వి. పట్నాయక్ గారు గ్రామోద్యోగులు ఎదుర్కొంటున్న యిబ్బందులు, వారిపై ప్రభుత్వ చిన్నచూపు, అనంతరాయన్ కమిటీ వారు చేసిన కొన్ని నిరాశాజనకమైన సిఫార్సులు గురించి వివరించారు. సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ భయిరి సూర్యనారాయణగారు నివేదికను సమర్పించారు.

తర్వాత శ్రీయస్ వి. పట్నాయక్ గారు అధ్యక్షులుగా, శ్రీబి సూర్యనారాయణగారు ప్రధాన కార్యదర్శిగా, మరి ఐదు గురు సభ్యులుగా ఒక కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థి సమావేశం

వనపర్తి, ఏప్రిల్ 16

మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థి సంఘ కార్యవర్గ సమావేశం వనపర్తిలో ఏప్రిల్ 15వ తేదీన జరిగింది. కార్యవర్గసభ్యులేగాక సలహాసమితి సభ్యులు, ప్రత్యేకాహ్వానితులు సమావేశంలో పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లో విద్యార్థుల చేయవలసిన పనులమీద్గా చర్చించి, ఈ క్రింది నిర్ణయాలు చేశారు.

గ్రామంలో చందాలు వసూలుచేసిన పత్రిక లు తెప్పించుట, గ్రంథాలయాలు స్థాపించుట, రాత్రిబడులు నడుపుట, పాటల ప్రదర్శనాలిచ్చుట. పోస్టాఫీసులద్వారకు ప్రయత్నించుట, తప్పదుతూనికలు, కొలతలు లేకుండు పట్లు చూచుట.

ఈ కార్యక్రమాలను విద్యార్థులు వేసవి సెలవుల్లో నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లా మొత్తంమీద ఈ పోటీలో పాల్గొనిన వారిలో ఉత్తమ టీమునకు రు 20 లు, ఉత్తమ కార్యకర్తకు రు. 10 లు, ద్వితీయ ఉత్తమ కార్యకర్తకు రు. 5 లు బహుమతి సంఘ సంస్థలు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు.

1958 లో 295 చిత్రాల తయారీ

కలకత్తా, ఏప్రిల్ 18

1958 సంవత్సరంలో భారతదేశంలో మొత్తం 295 ఫీచిత్రాలు తయారు చేయబడ్డాయి. వాటిని భాషలవారీగా విడగొడితే యిలా వున్నాయి:

అస్సామీ 2, బెంగాలీ 45, హిందీ 116, కన్నడ 11, మలయాళం 4, మరాఠీ 16, పంజాబీ 1, తమిళం 61, తెలుగు 36, సింధీ 3.

ఇవిగాక మరికొన్ని డాక్యుమెంటరీ చిత్రాలు తయారుచేయబడ్డాయి.

రేడియో

ఋషివారం ఏప్రిల్ 22

విజయవాడ

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-35 వాద్యసంగీతం, 6-40 భక్తి రంజని, 7-0 శ్రీ. వార్తలు, 7-15 పి. సోమేశ్వరరావు: వీణ (హైదరాబాదునుండి రిలే), 7-45 సంగీతశిక్షణ, మధ్యాహ్నం. 12-30 మహిళా సమాజం (హైదరాబాదునుండి రిలే), 1-0 కార్మికులకు, 1-30 లలితసంగీతం, 1-50 శ్రీ. వా, సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు, 7-0 శ్రీ వా, 7-15 గ్రామస్థులకు, 7-30 'చర్చ వేదిక' (మద్రాసు నుండి రిలే), 7-45 పిల్లల పాటలు, 8-0 'పంచమ' హాస్యనాటిక (మద్రాస్ నుండి రిలే), 9-15 తాళవాద్య కచేరి, 9-30 శ్రీ కాకు జనపద (హరికథ) క్యాలి రామచంద్రరావు, 10-30 సుప్రభాతం.

హైదరాబాద్ - బి

ఉదయం: 6-30 సుప్రభాత్, మధ్యాహ్నం: 12-30 మహిళా సమాజం, 2-10 కరెంటిక్: నిలుపు విద్యానుపము, సాయంత్రం. 6-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు, 7-0 శ్రీ. వా, 7-15 గ్రామస్థులకు, 7-30 'చర్చవేదిక', 9-15 లలిత సంగీత్; 9-30 వి. వి. పాటక్ర హిందుస్థానీ గాత్రసంగీతము, 10-30 సుప్రభాతం.

కమ్యూనిస్టు పార్టీ నిధి:

కపిశేశ్వరపురం ఫిర్కాలో రు. 3600 కు పైగా వసూలు

గన్నవరం, ఏప్రిల్ 16

గన్నవరం తాలూకా కపిశేశ్వరపురం ఫిర్కాలో కమ్యూనిస్టుపార్టీ నిధికిగాను ఇంతవరకు రు 6,000 లు వాగ్దానాలు చేశారు. ఇందులో రు 3,621 లు వసూలైంది. ఈ మొత్తం ఏప్రిల్ 10వ తేదీ వీరంకీలాకు వర్గ జరిగిన బహిరంగ సభలో ప్రజలే కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ చంద్రరాజేశ్వరరావు గారికి సమర్పించబడింది.

సభకు కృష్ణాజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె ఎస్. ఆర్. శాస్త్రిగారు అధ్యక్షత వహించారు. సభలో ఆంధ్ర శాసనసభా ప్రతిపక్ష నాయకులు శ్రీరావి నారాయణరెడ్డి, శ్రీ చంద్ర రాజేశ్వర రావుగారు ఉపన్యసించారు ఉపన్యాసకులు ఆంధ్రప్రభుత్వం నేడు అనుసరిస్తున్న ఆశ్రితపక్షపాతం, బంధుప్రీతి, లంచగొండితనాలను తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం తోలోయే భూసంస్కరణలయొక్క బూటకత్వాన్ని నిశితంగా విమర్శించారు. ప్రజలందరూ వికృంగానిలబడి ఉద్యమం ద్వారా భూసంస్కరణలను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ బహిరంగ సభ కపిశేశ్వరపురం ఫిర్కాలో పార్టీనిధి సేకరణ సందర్భంలో వీర్పాటు చేయబడింది. కృష్ణా జిల్లా పార్టీ నాయకులు శ్రీ జి. యస్. ఆర్. శాస్త్రిగారు, గన్నవరం తాలూకా కార్యవర్గసభ్యులు శ్రీ కొత్తపల్లి వీరరాఘవయ్యగారు, శ్రీ కోనగురవయ్యగారు కొన్నిఅసభ్యులు కలసి మళ్లీలుగా తిరిగి కపిశేశ్వరపురం, హనుమంతపురం, పైడిమక్కల, పైడికొండలపాలెం, అయిరహూమ, లంకపల్లి, కృష్ణాపురం, పెనుమత్స, చోరగుడి, ఆగినపర్రు, మామిళ్ళపల్లి గ్రామాలు తిరిగి పార్టీనిధి వసూలు చేశారు. మొత్తం రు.5638 లు వాగ్దానాలు చేయించి, రు 3621 లు నేకరించారు.

ఈ మొత్తాన్ని గన్నవరం తాలూకా పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ కాట్రగడ్డ వీరరాఘవయ్యగారు శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారికి సమర్పించారు. విశాలాంధ్ర ఇచ్చి లోడ్డన్ చాలకు ధన్యవాదాలర్పించారు.

వాగ్దానాలు - వసూళ్ళ వివరాలు

కపిశేశ్వరపురం రు 1250 వాగ్దానం, రూ825 వసూలు, హనుమంతపురం రు105 రు 105, పైడికొండలపాలెం రు 503 రు 400, పైడిమక్కల రు 375 రు200, ఆయిరహూము రు 557 రు 457, లంకపల్లి రు 125 రు 25, పెనుమత్స రు 1582 రు 1282, కృష్ణాపురం రు 470 రు 270, చోరగుడి రు 116, ఆగినపర్రు రు 801 రు 100, మామిళ్ళపల్లి రు 250 రు 7.

చీరాల ప్రాంతంలో

చీరాల, ఏప్రిల్ 16

చీరాలప్రాంతీయ కమ్యూనిస్టుపార్టీ నిధి వసూలు సందర్భంలో చీరాలలో ఈనెల 15వ తేదీన శ్రీ బొడ్డు కమలయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు, శ్రీ జాగర్లమూడి లక్ష్మీనారాయణగార్లు ఉపన్యసించారు.

అధ్యక్షులు సభను ప్రారంభిస్తూ ఈ ప్రాంతంలో ప్రజలు విశాలమిక్యడంలో చూపిన ఆదరణకు అభివందనలు తెలియజేశారు. చీరాల పట్టణంలోగల కార్మికులు రు 900/- లు ఇచ్చినందుకు ప్రశంసించారు. సభకు మూడు వేలకు పైగా ప్రజలు హాజరైనారు

ఈప్రాంతంలోకమ్యూనిస్టుపార్టీనిధికి వాగ్దానాలు వసూళ్లే వివరాలు చీరాల వాగ్దానాలు రు. 1467-8-0, వసూలు రు 673-8-0, కారంచేడు రు. 500 రు 363, స్వర్ణ రు. 280, రు. 219, పందిళ్ళపల్లి రు. 100, రు. 50, వేట పాలెం (1 వార్డు) రు. 80, రు 40, ఫుంటనావూరు (2 బస్తాల ధాన్యం) రు. 200, రు. 85, 2 బస్తాల ధాన్యం, మొత్తం 2627-8-0. వాగ్దానం రు. 1380-8-0 2 బస్తాల ధాన్యం వసూలు.

ఈ నెలాఖరు వరకు మిగిలిన కార్యక్రమాన్ని కొనసాగించాలని కార్యకర్తలు నిర్ణయించారు.

సభలో ఈ దిగుక తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

బాపట్ల తాలూకా ఆంధ్రకేటు గ్రామస్థులకు నాలుగు సంవత్సరాల నాడు తాము సాగుచేస్తున్న బంజరుపట్టాయియిచ్చారు. కాని ప్రభుత్వం ఈ నాలుగు సంవత్సరాలు మార్కెటు రేటు కిస్తు చెల్లించినా, ఈ భూములు నుండి లంగలవలసిందిగా వేషాళ్, నోటీసులు జారీచేసింది. ఈ అక్రమ విధానాన్ని గర్హించుతూ, నోటీసులను రద్దుచేసి ఎన్నో ఏండ్లుగా అట్టకట్టాలకు లోనై ఆ భూములను సాగుచేస్తున్న కౌలుదారులకే యివ్వకలసినవని విజ్ఞప్తి చేశారు.

చీరాల మునిసిపల్ ఎన్నికలను జయింపచేస్తూవున్న ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ, వెంటనే ఎన్నికలు జరుపవలసిందిగా కోరారు.

విశాఖపట్టణం ఆస్పత్రి ఉద్యోగుల మహాసభ

విశాఖపట్నం, ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్ ఆస్పత్రి ఉద్యోగుల సంఘం విశాఖపట్నం బ్రాంచి 18వ వార్షిక మహాసభ, రాష్ట్రసంఘ అధ్యక్షులు శ్రీ యం. వి భద్రంగారి అధ్యక్షతను ఈనెల 12వ తేదీన జరిగింది.

ఈ 12 సంవత్సరాలలో సంఘం సాధించిన విజయాలు, ఆరోగ్యశాఖకు, సంఘానికి జరిగిన ఎగ్రిమెంట్లనుగురించి అధ్యక్షులు ప్రారంభోపన్యాసంలో తెలియజేశారు

ఈ మహాసభ యిక్కడ 12వ తేదీన జరిగింది. 80 మంది ప్రతినిధులు, 20 మంది ఆహ్వానితులు హాజరయ్యారు. ప్రదేశ్ వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీయుతులు గుంటూరు బాపయ్య, తురకపెళ్ళి గోవిందయ్య, గంజి రామారావుగార్లు హాజరయ్యారు. గుడివాడ పట్టణ క్రైడ్ యూనియన్ నాయకులు శ్రీ అల్లూరి సీతారామయ్య, కైకలూరు తాలూకా వ్యవసాయ కార్మికసంఘ నాయకులు శ్రీవల్లూరి వీరవల్లపతిరావుగార్లు సౌహార్ద్ర ప్రతినిధులుగా హాజరయ్యారు

తాలూకా వ్యవసాయ కార్మికసంఘం కన్వీనరు శ్రీ తప్పిట సుబ్బారావుగారు నివేదికను సమర్పించారు.

పరపతిసంఘాల్నీ పెత్తందార్ల కీలు సంస్థలుగా మారిపోయాయని, అందుచేత వ్యక్తిగత హామీపైన, యిల్లు గాని, లేక యింటిస్థలం హామీపైగాని, సంవత్సరానికి రు 60/- లు అప్పుగా యివ్వాలని మహాసభలో తీర్మానించారు.

బంజరు భూమిని భూస్వాములకు వీజాకు యివ్వడం, మార్కెట్టు రేటుకి అమ్మడం వగ్గాలను నిరసిస్తూ, పేదలకు ఉచితంగా పంచాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

తర్వాత అధ్యక్షులుగా శ్రీ గుమ్మడి బసవయ్యగారిని, కార్యవర్గిగా శ్రీ తప్పిట సుబ్బారావుగారిని, కోశాధికారిగా శ్రీ పుట్టగుంట సుబ్బారావు గారిని, మరి 25 గురితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

శ్రీ తప్పిట సుబ్బారావు అధ్యక్షత క్రింద రాత్రి బహిరంగసభ జరిగింది. శ్రీ తురకపెళ్ళి గోవిందయ్య, శ్రీ గుంటూరు బాపయ్య, శ్రీ గంజి రామారావుగార్లు ఉపన్యసించారు. పెద పాపయ్యపాడు కార్మికసంఘం యువకులచే 'మాభూమి' నాటకం, ఘంటసాల దళంవారిచే 'పల్నాటియుద్ధం' బుర్రకథ ప్రదర్శించబడ్డాయి.

రాయలసీమ విద్యుచ్ఛక్తి శాఖలో రిప్రెంచిమెంటు

గుంతకల్లు, ఏప్రిల్ 14

రాయలసీమ విద్యుచ్ఛక్తిశాఖ సబ్ స్టేషన్లలోనూ, పవర్‌హౌస్‌లలోనూ ఎన్నో సంవత్సరాలుగా ఓ. యన్. యస్. వాచ్‌మెన్‌లుగా పనిచేస్తున్న వారందరిని ఏప్రిల్ నుండి ఒకనెల శిక్షణ యివ్వకుండా ఉద్యోగంలోనుండి తీసివేశారు.

వీరు దాదాపు 60 మంది. సంవత్సరాలు తరబడిగా పనిచేస్తున్న వీరికి గ్రాట్యూటీ గాని, పెన్షన్ గాని యివ్వలేదు. అదే విధంగా చిత్తూరు జిల్లాలోని అరిగొండ కలెక్టరేట్‌లో పనిచేసేదాదాపు నూరుమంది యస్. యం. ఆర్. కార్మికులను తీసివేశారు. ఒక్కసారిగా వీరిని తొలగించటంవల్ల వారు దిగులుపడి పోతున్నారు. ప్రభుత్వంయొక్క యీ దుష్టవిధానాన్ని నిరసిస్తున్నారు.

కర్నూలులోని ప్రభుత్వ బిల్డింగ్స్‌లో ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్‌లో పనిచేస్తున్న 20 మంది కార్మికుల పని శాశ్వతమైనప్పటికి, కర్నూలు ఆసిస్టెంట్ ఇంజనీర్ (జవరల్) వైఖరిని పనిమండి తొలగిస్తానని బెదిరించుతున్నాడు. ఇంతేగాక అనవసరమైన పోస్టులు తగ్గించటం వల్ల కార్మికులను వారివారి పూర్వపు పోస్టులలోకి పంపివేయడం న్యాయంకాదు, ఈ బ్రాంచికి అధికారియైన ఇంజనీర్ కార్మికులను తొలగించినట్లుగా ఉత్తరువులు జారీచేస్తున్నారు. ఈవర్గాలందరూ యిదివరకు విద్యుచ్ఛక్తి శాఖలో ఒక భాగంగా వుండేవారు. వీరిని ఇప్పుడు వారిని చీఫ్ ఇంజనీర్ బిల్డింగ్స్ ఆధీనంలోనికి బదిలీచేసి, వారికి హనుమంతరావు కమిటీ రిపోర్టు ప్రకారం కనీసజీతం, కరువుభత్యం పొందకుండా చేస్తున్నారు.

కాకినాడ ఫైబరుపర్కర్సు యూనియన్ సమావేశం

కాకినాడ, ఏప్రిల్ 16

కాకినాడ ఫైబరు వర్కర్సు హక్స్ సభ్య సమావేశం ఈనెల 14వ తేదీ సంఘ అధ్యక్షులు డాక్టరు యం కె ఎక్యనాథంగారి అధ్యక్షతను ఎర్రంరెడ్డి కార్యదర్శి శ్రీ పి. జాన్‌గారు ఒంటి గంటకు ప్రారంభించబడింది. కార్యకర్తల పనిని గురించి నివేదిక యిచ్చారు

జూన్ 8వ తారీఖులో సంఘ వార్షికోత్సవం జరపాలని నిర్ణయించారు.

'ఇండ్లస్థలాలు త్వరగా స్వాధీన పరచేట్లు చట్టాన్ని మార్చాలి'

గుడివాడ తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభ అభ్యర్థన

గుడివాడ, ఏప్రిల్ 15

ఇండ్లస్థలాలు వేపిలకు ఉచితంగా ఇవ్వడంలో జాగు జరగరాదని, స్థలాలు కెంటనే స్వాధీన పరచేట్లు చట్టాన్ని మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ గుడివాడ తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభ యిక్కడ 12వ తేదీన జరిగింది. 80 మంది ప్రతినిధులు, 20 మంది ఆహ్వానితులు హాజరయ్యారు. ప్రదేశ్ వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీయుతులు గుంటూరు బాపయ్య, తురకపెళ్ళి గోవిందయ్య, గంజి రామారావుగార్లు హాజరయ్యారు. గుడివాడ పట్టణ క్రైడ్ యూనియన్ నాయకులు శ్రీ అల్లూరి సీతారామయ్య, కైకలూరు తాలూకా వ్యవసాయ కార్మికసంఘ నాయకులు శ్రీయుతులు గుంటూరు బాపయ్య, తురకపెళ్ళి గోవిందయ్య, గంజి రామారావుగార్లు హాజరయ్యారు. గుడివాడ పట్టణ క్రైడ్ యూనియన్ నాయకులు శ్రీ అల్లూరి సీతారామయ్య, కైకలూరు తాలూకా వ్యవసాయ కార్మికసంఘ నాయకులు శ్రీవల్లూరి వీరవల్లపతిరావుగార్లు సౌహార్ద్ర ప్రతినిధులుగా హాజరయ్యారు

తాలూకా వ్యవసాయ కార్మికసంఘం కన్వీనరు శ్రీ తప్పిట సుబ్బారావుగారు నివేదికను సమర్పించారు.

పరపతిసంఘాల్నీ పెత్తందార్ల కీలు సంస్థలుగా మారిపోయాయని, అందుచేత వ్యక్తిగత హామీపైన, యిల్లు గాని, లేక యింటిస్థలం హామీపైగాని, సంవత్సరానికి రు 60/- లు అప్పుగా యివ్వాలని మహాసభలో తీర్మానించారు.

బంజరు భూమిని భూస్వాములకు వీజాకు యివ్వడం, మార్కెట్టు రేటుకి అమ్మడం వగ్గాలను నిరసిస్తూ, పేదలకు ఉచితంగా పంచాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

తర్వాత అధ్యక్షులుగా శ్రీ గుమ్మడి బసవయ్యగారిని, కార్యవర్గిగా శ్రీ తప్పిట సుబ్బారావుగారిని, కోశాధికారిగా శ్రీ పుట్టగుంట సుబ్బారావు గారిని, మరి 25 గురితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

శ్రీ తప్పిట సుబ్బారావు అధ్యక్షత క్రింద రాత్రి బహిరంగసభ జరిగింది. శ్రీ తురకపెళ్ళి గోవిందయ్య, శ్రీ గుంటూరు బాపయ్య, శ్రీ గంజి రామారావుగార్లు ఉపన్యసించారు. పెద పాపయ్యపాడు కార్మికసంఘం యువకులచే 'మాభూమి' నాటకం, ఘంటసాల దళంవారిచే 'పల్నాటియుద్ధం' బుర్రకథ ప్రదర్శించబడ్డాయి.

రెండో పేకమిషన్ రిపోర్టు ప్రకటించాలి

ఖర్గపూర్ రైల్వేకార్మిక సభలో తీర్మానం

ఖర్గపూర్, ఏప్రిల్ 19

ఇటీవల సౌత్ ఈస్టర్న్ రైల్వే మెన్స్ యూనియన్ వారి ఆధ్వర్యాన యిక్కడ బహిరంగసభ జరిగింది. శ్రీ వి ఎస్. ఎస్. పాత్రోగారు అధ్యక్షత వహించారు. రెండో పేకమిషన్ రిపోర్టు త్వరగా ప్రచురించాలనీ, ఈలోగా అత్యవసర వస్తువుల ధరలు హెచ్చు కావటంవలన రెండవసారి తాత్కాలిక సహాయం యివ్వాలనీ తీర్మానించారు.

సభలో ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ జోనల్ కార్యదర్శి శ్రీ ఎస్ సుబ్రహ్మణ్యం, ఖర్గపూర్ రైల్వే కార్మిక సహాయకులు శ్రీ ఇ ఎం. భట్టాచార్య, శ్రీ లక్ష్మీనారాయణగార్లు ప్రసంగించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులపై జులుం తగ్గించి రద్దుబడిన సర్వీస్ కాండక్టు రూల్సును నిశితంగా విమర్శిస్తూ, ఈ నిబంధనలు మన రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను ప్రభుత్వం రంగంలోనున్న కార్మికులు అనుభవించ కుండా చేస్తున్నాయని అన్నారు. ఇటువంటి నిబంధనలు వెంటనే రద్దు కావాలని కోరారు.

యూనియన్ యొక్క కార్యకలాపాలను వీపరించి చీటికీ, మాటికీ కార్మికులకు చార్జిషీట్లియడం, వారికి లభించవలసిన సాధారణ సౌకర్యాలు కూడా తగ్గించుకోవటాన్ని ఖండించారు. యూనియన్ ఎన్ని ప్రయత్నాలుచేసినా ఆఫీసర్లు తగువిధంగా సహకరించటం లేదనీ, వివాదాలు త్వరగా పరిష్కరించటానికి ఆఫీసర్లు ప్రయత్నం చేయకుండటం వారి విధిర్మించారు.

తర్వాత యీక్రింది తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

క్వార్టర్‌ల పనివాళ్ళనే వెళ్ళనెంటు పనివారిగా వేర్చుకొని, వెంటనే వారి జీతాలు హెచ్చించాలి.

రైల్వేల్లో ఉద్యోగాలు రైల్వేకార్మికుల సంబంధీకులకు ముఖ్యంగా యివ్వాలి. వేరేవిధంగాను రైల్వేకార్మికుల సంఖ్య తగ్గించకూడదు. ఖర్గపూర్ పట్టణానికి ఎం ఆర్. పాలుద్వారా యింకా ఎక్కువ కలియ్యం సరిగా పరిష్కారం చేయాలి. నీటి సదుపాయాలు హెచ్చించాలి.

ఖర్గపూర్‌లో 26 వేల మంది రైల్వే కార్మికులున్నా కేవలం 10,000 రైల్వే యిబ్బుమ్రాత్రమే ఉన్నాయి. అందుచేత యింకా ఎక్కువ యిస్తూకట్టించి రైల్వేంద్ నగర్ పున్నర్నిర్మించాలి

ఆంధ్రప్రదేశ్ క్రైడ్ యూనియన్ మహాసభకు విరాళాలు

గుంటూరు, ఏప్రిల్ 20

గుంటూరులోని వివిధ పుగాకు కంపెనీల కార్మికులు ఆంధ్రప్రదేశ్ క్రైడ్ యూనియన్ మహాసభకు తలకు 0-8-0 వంతున విరాళం యిస్తున్నారు వసూలుచేసే కార్యకర్తలు పోటీలుపడి వసూలు చేస్తున్నారు. ఇప్పటికి వివిధ కంపెనీల కార్మికులుండి ఈ క్రింది విధంగా వసూలు అయినాయి.

గోడ్‌ఫ్రే టుబాకోకంపెనీ రు673లు, ఎ. యస్. క్రిష్ణా కంపెనీ రు 450 లు, ఈస్ట్‌ఇండియా కంపెనీ రు 141 లు, ఎ. గట్టుపల్లి కంపెనీ రు 38 లు, పోలీస్టేట్ సామరుందరం కంపెనీ రు 297 లు, యమ్. వెంకటేశ్వరరావు కంపెనీ రు 117 లు, డి. రామారావు కంపెనీ రు141-8-0 లు, తూనుగుంట్ల వెంకట క్రిష్ణయ్య కంపెనీ రు 228-8-0 లు, చేను కృష్ణమూర్తి కంపెనీ రు 150 లు, యస్.సైడ్‌టుబాకోస్ప్యార్సు రు 9లు, కూరపాటి వంకట్రామయ్య కంపెనీ రు1-8-0 లు, గొరికంకర్ కంపెనీ రు30-8-0 లు, పాదర్తిరత్నం కంపెనీ రు 175-8-0 లు, బూర్గుల విశ్వనాథం బ్రదర్స్ రు 250 లు, మహరాజ్ శెట్టుల్ కంపెనీ రు 8-8-0 లు, గుత్తికొండ అంజిరెడ్డికంపెనీ రు189-8-0లు, సాయిబాబా టుబాకో కంపెనీ రు 20, నరహరిఅండ్ చౌదరికంపెనీ రు12-8-0, కె. ఆర్. కె రు 600 లు, బి. వి. ట మరియు వుద్దిభ్రాంచి రు 650లు, కంపెనీల యజమానులు, తదితర ప్రజానీకం నుండి రు 2262, మొత్తం రు 6258లు.

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ బి పి గంగాధాధ్యాయగారు వుండవల్లి గ్రామంలో ఏప్రిల్ 15వ పూర్వపు విద్యుత్ కేంద్రానికి (ప్రిపేమెంట్ మీటర్) ప్రారంభోత్సవం జరిపారు. కొత్త సభ్యులు శ్రీ కమ్మెల అప్పారావుగారు వేతనాలివ్వకుండా ఫ్యాక్టరీని మూసివేయడం వల్ల కార్మికులు ఆకలిచావులకు గురవుతున్నారని ఆరోపించారు.

అమెరికావారిచే మూడు నెలలలోపుగా పచ్చినుజర్మనీలో ఒక మధ్యతరగతి రాకెట్‌ను నెలకొల్పనున్నది

లేఖలు

రేడియోలో మూఢాచారాల ప్రచారం

మహాశయా,

మనది మతప్రసక్తిలేని రాజ్యమని అందరికీ తెలుసు ప్రత్యేక మతాన్ని ప్రోత్సహించడం గాని, ప్రత్యేక మతవిమర్శలను విమర్శించడంగాని ప్రభుత్వ సంస్థలు చేయరాదు.

కాని విజయవాడ ఆకాశవాణి కేంద్రంవారు ఈ పనిని నిర్భయంగా చేస్తున్నారు. రోజూ ఉదయాన భక్తి రంజని కార్యక్రమం వేళతో, సంగీతం అనే వేషంతో, ప్రత్యేకమతాన్ని, దేవుళ్ళను స్తుతించే కార్యక్రమం కొనసాగించ బడుతున్నది. ఏమతంలోను నమ్మకము లేనివారిని చిడపురుగులుగా, రాతిబండలుగా చిత్రించే గీతాలను ప్రసారం చేస్తూన్నారు. వీటినిగురించి ఎవరైనా ప్రశ్నిస్తే వాటికి సంగీత ప్రాధాన్యమే గాని విమర్శప్రాధాన్యతలేదని మరొకానికి దిగుతున్నారు. ఇది అత్యవంచనా, పరవంచనా లిప్త మాత్రమే గాదు.

ఈశుభ్రత ఇది కృతిమించి, రోజూ నిద్రపోయేముందు దేవుని స్తుతించితే చాలుమంచిదని బాలకు నీతులు చెప్పి సాహసిస్తున్నారు. బాలలంటే పిరి దృష్టిలోవున్నది ప్రత్యేక మతాలవారే నా? లేక అన్ని మతాలవారూ అ ప్రత్యేకకైవాల్యే స్తుతించాలని ప్రచారం చేయడమా వీరి ఉద్దేశ్యం? ఈరెండింటిలో ఏవిధమైనా అభ్యంతర కరమూ, గర్హ్యమీయమూ

గ్రామస్థుల కార్యక్రమంలో ఈ భవ్య గ్రామజేవర మాటకు ప్రసార మైంది. దానిలో సమాతావాదాలను, మూఢవిశ్వాసాలను ప్రోత్సహించడం స్పష్టంగా కనబడుతుంది

ఇక రెండో ముఖ్యవిషయం. వెలువడిన కార్యక్రమాలను మెచ్చుకుంటూ శ్రోతలుప్రాసిన లేఖలను, అభిప్రాయాలను తమ చేతిలోవున్న రేడియో ద్వారా వినిపిస్తున్నారు. వినుగువాత్మకంగా ప్రాసిన జాబులను చేర్చుకొనడం బహుఅపురము

వాస్తవంత అనుభవమే దీనికి తాత్పర్యం. ఒక పర్యాయం విజయవాడ నుండి ప్రసారమైన ఒకానొక పాటకం నిర్వహణ లోపభూయిష్టంగా పుండని వ్రాశాను. దానిని గురించి అవునని గాని కాదనిగాని ప్రస్తావించలేదు.

రోజూ ప్రసారమౌతున్న భక్తి రంజని కార్యక్రమంపట్ల నా అభిప్రాయాలను వారికి 9-11-58 న లేఖ ద్వారా తెలియజేశాను. దానికి సమాధానం రానందున తిరిగి 17-11-58 న మరో ఉత్తరం వ్రాశాను. దీనికీ సమాధానం లేదు. శ్రోతల అభిప్రాయాలు ప్రసారంచేసే "ఉభయతారలోపరి"లో దీనికి స్థానంలేదు. తమ అభిప్రాయాలతో విరోధించేవాటిని త్రొక్కిపట్టడం తాము చేస్తున్న 'ఘన కార్యాలకు' ఓహో! అనేవారి లేఖలు పుంఖాలుగా ప్రసారం చేస్తారు ఏమి న్యాయమో యిది!

ఆఖరున ఒక్కమాట. ఈ కేంద్రం నుండి సంగీతం వేళతో చలా మణీ చేయబడుతున్న మత ప్రచారాన్నీ, మూఢాచారాల, సంప్రదాయాల ప్రచారాన్నీ ఆరికట్టవలసిన బాధ్యత వైఅధికారులది.

డి వి సుబ్బారావు,
విజయవాడ

రైల్వే పి.డబ్ల్యు.డి. ఇన్‌స్పెక్టరు లంచగొండితనం

గత సంవత్సరం నెలనుండి ఈ ఫిబ్రవరి నెలాఖరువరకు చీపురుపల్లినుండికాండా వరకు రైలుపట్టాలు మార్చారు. ఈ సందర్భంలో సుమారు 600 కూలీలను వినియోగించారు. కూలీలను తీసుకువచ్చి పనిచేయించుకుండి ప్రలోభాలకుండి రు 15 లు వంతున పి డబ్ల్యు ఇన్‌స్పెక్టరు లంచం వసూలు చేశారు.

ఒకనెల గడిచిన పిదప: 'పాకిన' కూలీలను 30 శాతం పని అధికం చేయమన్నాడు శేషపురుకూలీలనుపనిచేయడం తగ్గిస్తానన్నాడు. అసలు రహస్యం కొత్తకూలీలు వస్తే ఒక్కొక్క కూలీకి మరో రు 15/- వస్తాయని ఎత్తువేశాడు. దీంతో కూలీలలో సంచలనం బయలు దేరింది. చీపురుపల్లి రైల్వే ఇన్‌స్పెక్టరు అన్యాయాన్ని జరిగినట్లుగా విచారించాలని, కార్మికులందరూ ఏకమై రైల్వేకు డిపార్ట్‌మెంటుకు, ఉన్నత రైల్వే అధికారులకు టెలిగ్రామలు పంపారు.

రైల్వే లంచగొండితనం గూర్చి ఎంక్వైరీ జరిపాలంటే వేడు కార్మికులు పనిమండి తొలగింపబడ్డారు

ప్రభుత్వం యిట్టి అక్రమాలు అరికట్టి దలచుకొంటే ఇన్‌స్పెక్టరు పేరను, భార్యా, బిడ్డలు, కూతురుపేరను చీపురుపల్లి పోస్టాఫీసులో యిస్తున్న పాస్‌బుక్కులను గూర్చి ఎంక్వైరీ జరిపించాలి. అప్పుడు నిజాలభంగా తెలియగలదు.

ప్రజల డేబులుకొట్టి ప్రభుత్వం ఖర్చుకే దాచుకుంటున్న ఈ కార్యకుల అక్రమాలను తెలుసుకోగలుటకు ఎక్స్‌ప్రెస్ ఎన్వేబ్ బ్లాక్ (ప్రారంభోత్సవం జరిపారు. కాపన సభ్యులు శ్రీ కమ్మెల అప్పారావుగారు వేతనాలివ్వకుండా ఫ్యాక్టరీమూసివేయడం గానిని ఖండించారు.

రాపపాలెయం కరెంటు సమస్య

చిత్తూరు జిల్లా పుత్తూరుతాలూకా రాపపాలెయం, తదుపరితదితర గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిందని ఎన్నో పర్యాయములు మహాజర్లద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకునిరాగా, తుదకు రాపపాలెయం, తదుపరిగ్రామాలకు విద్యుచ్ఛక్తి నిచ్చుటకు ప్రభుత్వం నిర్ణయించింది.

ఇటీవల విద్యుచ్ఛక్తి శాఖవారు, వీధులకు విద్యుచ్ఛక్తి సరఫరా విషయమై అగ్రిమెంట్లు కోరినారు. కాని దురదృష్టవశాత్తు మాగ్రామంప్రక్కలో రైల్వేలైను క్రొత్తగా నిర్మించుటవలన స్థలములు ఇవ్వడానికి వీలుపడదని తెలియజేసినారు. ఇది అత్యవంచనా, పరవంచనా లిప్త మాత్రమే గాదు.

ఈశుభ్రత ఇది కృతిమించి, రోజూ నిద్రపోయేముందు దేవుని స్తుతించితే చాలుమంచిదని బాలలకు నీతులు చెప్పి సాహసిస్తున్నారు. బాలలంటే పిరి దృష్టిలోవున్నది ప్రత్యేక మతాలవారే నా? లేక అన్ని మతాలవారూ ఆ ప్రత్యేకకైవాల్యే స్తుతించాలని ప్రచారం చేయడమా వీరి ఉద్దేశ్యం? ఈరెండింటిలో ఏవిధమైనా అభ్యంతర కరమూ, గర్హ్యమీయమూ

గ్రామస్థుల కార్యక్రమంలో ఈ భవ్య గ్రామజేవర మాటకు ప్రసార మైంది. దానిలో సమాతావాదా

రోడ్డు రవాణా జాతీయకరణ

తొందరపాటుతో తీసినదికాదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 19

ఆంధ్రప్రదేశ్‌లో రోడ్డు రవాణా వనరులు పేదల్లోతో జాతీయం చేయడానికి వీలైన పథకంగా నుండరులపరంత శీఘ్ర గమనం చేసేవరకు, అందుచేత ఇందులో తొందరపాటు ఉన్నట్టు ఎవరూ విమర్శించడానికి ఆస్కారం లేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వెలిబుచ్చారు.

పాకిస్తాన్‌కు అమెరికా సహాయం

రక్షణకోసమేనని బంకర్ ప్రకటన

అంబాలా, ఏప్రిల్ 19

అమెరికా పాకిస్తాన్‌కు చేస్తున్న సైనిక సహాయం "పరిమితమైన కార్యక్రమం"అనీ, అ దేశరక్షణకు ఉద్దేశించినదేకాని, దురాక్రమణకుగాదనీ అమెరికా రాయబారి బంకర్ అన్నారు.

కృష్ణా పుష్కర జన్మదినోత్సవ శుభాకాంక్షలు

మాస్కో, ఏప్రిల్ 19

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా,' సోవియట్ యూనియన్‌లోని ఇతర పత్రికలు కృష్ణా 65 వ జన్మదినోత్సవ సందర్భంలో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక ప్రకటన ప్రచురించాయి.

అందులో ఇలా ఉంది:

"మీ 65 వ జన్మదినోత్సవ సందర్భంలో మిత్రులకు మా అభినందనలు.

పాస్తాస్ ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

'మాంగల్య బలం' శతదినోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 19

అన్నపూర్ణా పిక్చర్స్‌వారి 'మాంగల్య బలం' చిత్ర శతదినోత్సవాలు, చేటి పాయంత్రం, విజయవాడ గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో, సుప్రసిద్ధ సినీనటులు శ్రీ వి. కామేశ్వరరావు గారి అధ్యక్షతన బ్రహ్మాండంగా జరిగాయి. ప్రముఖ సినీతారా శ్రీమతి అంజలీదేవి బహుమతి ప్రదానంచేశారు.

బహిరంగ స్థలంలో శతదినోత్సవాలు నిర్వహించడం ఇదే ప్రథమం కావటంతో వేల్లకల్లు యీ ఉత్సవాలకు స్త్రీలు, పురుషులు సుమారు పదిహేనువేల మంది హాజరయ్యారు.

చిత్ర నిర్మాత శ్రీ గుత్తికొండ సుబ్బారావు, దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు, రచయితలు - మహాకవి శ్రీశ్రీ, ఆచార్య ఆత్రేయ, కొమరాజు గాన్లు, బటీనటులు శ్రీ నాగేశ్వరరావు, యస్. వి. రంగారావు, రమణారెడ్డి, రమణమూర్తి, సావిత్రి, జి. వరలక్ష్మి, సూర్యకాంతం, రాజసులోచన, చేవిటి వేణు మున్న సుమారు, ఇతర టెక్నీషియన్లు, సహాయ్యకులు, ఎగ్జిబిటర్లు యీ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

శ్రీ మూకుతి వీసీమూ - విజయవాడ, శ్రీ లక్ష్మీ - గుంటూరు, రంగ మహల్ - నెల్లూరు, ప్రభాత్ - విశాఖపట్టణం, కుమారి -రాజమండ్రి, మినర్వా - కాకినాడ, శ్రీ గోపాలకృష్ణ - ఏలూరు - తూపీరు కేంద్రాల్లోనూ 'మాంగల్య బలం" చిత్రం 100 రోజులు వైగా నడుస్తోంది.

భారత దేశంపై పాకిస్తాన్ దాడులు

భారత ప్రభుత్వం లెలిగ్గా తీసుకోవడం సరికాదన్నారు శ్రీ ఎ. కె. గోపాలన్

లక్నో, ఏప్రిల్ 18

భారత ప్రభుత్వం పాకిస్తాన్ పట్ల అవలంబిస్తున్న వైఖరిని కమ్యూనిస్టు పార్టీ సాయంత్రం శ్రీ ఎ. కె. గోపాలన్ నేడు విమర్శించారు.

శ్రీ గోపాలన్ ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ మహాసభను ప్రారంభిస్తూ, భారత్-పాక్ ప్రభుత్వం మధ్య ఘోరాతిఘోరమైన కుట్ర జరుగుతున్నదని, ప్రపంచ కమ్యూనిస్టు పార్టీకి, ప్రపంచ కమ్యూనిస్టు కార్మిక సోదర్యానికి సాయుధదళ లెజిక్‌కు మిత్ర శత్రువులు.

కమ్యూనిస్టు ఉద్యమం విశ్వవ్యాపితి ప్రపంచ శాంతికి, సోవియట్-పాక్ సంబంధాలకు, సోవియట్ ప్రజలందరికీ మేలు, సోవియట్ ప్రజలందరి ధనం కలిగిస్తోంది. మనదేశ స్వాతంత్ర్యానికి కూడా యిది ప్రమాదకరం.

"పాకిస్తాన్ ప్రభుత్వం అమెరికాతో చేసుకొన్న ఒప్పందానికి అన్నీయాసీయా, పశ్చిమాసియా ప్రాంతాలలో శాంతికి భంగం కలిగిస్తోంది. మనదేశ స్వాతంత్ర్యానికి కూడా యిది ప్రమాదకరం.

"అసలేకుంది అమెరికా సైనిక నిపుణులు, ఇంజనీయర్లు పాకిస్తాన్‌లో రాకెట్ కేంద్రాలు నిర్మించడంలో ప్రత్యక్షం నిమగ్నమై వున్నారు. వీరు కాక, ఇంకా చాలామంది అమెరికా సైనిక నిపుణులు పాకిస్తాన్‌కు రావలసి వున్నారు"అని శ్రీ గోపాలన్ అన్నారు.

దలైలామాకు ఐసెన్‌హోవర్ జాబులు

కేప్‌టౌన్, ఏప్రిల్ 19

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ టిబెట్ సీఱుచేసిన రెండు కవర్లలో పంపిన జాబులను నేడు దలైలామాకు అందించారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తోంది.

అగ్ని ప్రమాదం

కొండపల్లి, ఏప్రిల్ 16

కొండపల్లి గ్రామం 7 వ వార్డులో ఈనెల 11 వ తేదీ సాయంత్రం 4 గంటలకు 18 ఇండ్లు కాలిపోయాయి. ఇండ్లు కాలిపోయిన కారణంగా కడు దీనదారు

'వివాదాంశాలపై ఇకమీద వ్రాయను; మాట్లాడను'

శ్రీ రాజగోపాలాచారి ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 19

తన ఉపన్యాసాలు ప్రజలలో చాలా అపోహలు కలిగించాయని కాబట్టి ఇకమీదట వివాదగ్రస్త విషయాలపై వ్రాయడం, ఉపన్యాసాలివ్వడం త్వరలో మానివేయనున్నట్టు శ్రీ సి. రాజగోపాలాచారి నేడొక ఐహారంగ సభలో ప్రకటించినట్టు అన్నారు.

సహకార వ్యవసాయంపై జరిగిన ఒక గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ రాజగోపాలాచారి తన సుదీర్ఘ అనుభవాలపై తన భవిష్యత్ అభిప్రాయాలను పునరుద్ఘాటించారు.

చౌ-ఎన్‌లై ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

అన్ని జాతుల వ్యక్తులూ, టిబెట్టు ప్రజలు వ్యక్తులూ, టిబెట్టు స్థానిక స్వపరిపాలనకూ, కాశ్మీరం మూర్ఖాల ప్రకారం మన మెల్లుపుడూ కట్టుబడి ఉన్నాం, టిబెట్టు ప్రజల మత స్వేచ్ఛనూ, మత విశ్వాసాలనూ గౌరవించే సూత్రానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉండడమేగాక, వారి ఆర్థిక సాంస్కృతికాభివృద్ధికి ఎన్నో చర్యలను కూడా తీసుకుంటుంది. టిబెట్టు ప్రజలు కేంద్రప్రభుత్వ చర్యలతో సంతోషాన్ని వెలిబుచ్చారు. 1951 లో జరిగిన టిబెట్టు-వైనా ఒడంబడిక 17 వ సూత్రం ప్రకారం, టిబెట్ స్థానిక ప్రభుత్వం సామ్రాజ్యవాద దురాక్రమణ శక్తులను టిబెట్టునుండి తరిమివేయాలి; టిబెట్టులో మనకుబడి ఉన్న సాంఘిక పద్ధతిని సంస్కరించాలి. టిబెట్టులో ధనికవర్గాల మత ప్రత్యేకత్వాన్ని అక్కడ సంస్కరణలు మెల్లుదిగా తొలగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆవిధంగా, స్థానిక ప్రభుత్వాన్ని, ధనికవర్గాలవారిని సంస్కరణల మత స్వయ్యి ఆలోచించుకునేందుకు వ్యవధి వుంది.

అభివృద్ధి నిరోధకుల కుట్ర

కాని, కర్దుబీయ ఖండిత టిబెట్టు స్థానిక ప్రభుత్వమూ, అక్కడ వర్గాల ధనికవర్గాలవారూ, సామ్రాజ్యవాదులతో మూ, రాంగ్ సైక్ మూతోనూ కుమ్మక్కై, కారిమీద అధారపడి మాతృభూమిని చీల్చి, టిబెట్టులో సామ్రాజ్యవాద దురాక్రమణదారులకు పట్టం కట్టాలనీ, నిర్ణీణ్యమైన, అమానుషమైన అధ్వానపు విధానాన్ని, అభివృద్ధి నిరోధక దారుణ విధానాన్ని కొనసాగించాలనీ ప్రయత్నించారు. ప్రజలు పొల్గొనే ప్రజాస్వామిక స్థానిక స్వపరిపాలనను, ప్రజలే కొట్లాడి కాంచ వారికి ఏళోకాకా లేదు గదికదా, సైపెచ్చు సున్నా హక సంఘం చేస్తున్న ప్రయత్నాలను అతిపరిగా వ్యతిరేకిస్తూ కచ్చారు. ప్రజల ప్రయోజనాలకూ, శాంతి, దేశంలో అన్ని జాతుల సమిష్టి ప్రయోజనాలకూ వారు తీవ్రంగా ఉల్లంఘించారు. అందువల్లయిపోతే, అన్ని జాతుల వారూ, ముఖ్యంగా టిబెట్టు ప్రజా కాంక్షలకూ, దేశభక్తియుత, అభివృద్ధి కాముకులైన ధనికులు కూడా అభివృద్ధి నిరోధక తిరుగుబాటును వెంటనే, పట్టుదలతో వ్యతిరేకించాలి. సామ్రాజ్యవాద దురాక్రమణ శక్తులతో మరియు ప్రతిక్రియాత్మక వర్గాలతో ఏ విధమైన రాజీకీ తావివ్వకూడదు.

టిబెట్టు సైనా భూభాగం

టిబెట్టు సైనా భూభాగం. టిబెట్టు విప్లవ ప్రతీఘాతకులు తిరుగుబాటూ, దానిని అణచివేసిన సమకూర్యాలూ సైనా ఆంతరంగిక వ్యవహారాలన్న విషయాన్ని టిబెట్టు పై దురాక్రమణకై పొంచిచూస్తున్న సామ్రాజ్యవాదులు కూడ విరాకరించలేరు. టిబెట్టులో తిరుగుబాటు జరిగిన తర్వాత, తిరుగుబాటుదార్లు దలైలామాను భారతదేశానికి ఎత్తుకుపోయిన తర్వాత, సైనా ఆంతరంగిక వ్యవహారాల్లో భారతదేశం జోక్యం చేసుకోవడమే, సైనా - భారత దేశ మిత్రత్వం బలపడ్డాలని సైనా పొరుగువారల సమైన భారత దేశం ప్రధాని శ్రీ నెహ్రూ పదే పదే చెప్పి వచ్చారు. ఈ సందర్భంలో భారత సైనా దేశాలన్నీ పంచశీల సూత్రాలకు కట్టుబడి ఉన్నాయని ఆయన ప్రకటించారు. ఈ పంచశీల సూత్రాలు ఒకదేశం మరొక దేశం అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కల్గించుకోవడం, ఆక్రమణ చేయడం, ఒకదేశం మరొక దేశంపై దురా